

ప్రజాపాలనకు 1000 రోజులు.. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధికి స్వర్ణయుగం

- వేములవాడ అభివృద్ధికి ఆది శ్రీనివాస్ అహర్నిశలు కృషి

- జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కూరగాయల.కొమురయ్య

2




బుధవారం 02 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:19

# అంజన్న "వసతి" గృహాలపై రాజకీయ రంగు


## - పొన్నం జనసేన మధ్య మాటల యుద్ధం
## - వసతి గృహాలు లేక భక్తుల ఇబ్బందులు
## - స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపేనా?



**మల్యాల, సెప్టెంబర్ 1 , ప్రజాజ్యోతి:**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం "వసతి"గృహాలకు రాజకీయ రంగు పులుముతున్నారనే వాదనలు అంజన్న భక్తులు వినిపిస్తున్నాయి. వసతి గృహాలకు శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడుస్తున్న వసతి గృహాలకు, దీక్ష విరమణ మండపానికి టెండర్ వేయక పోవడం పై పలు ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయ పరసర ప్రాంతాలలో నిద్ర చేస్తే స్వామివారు కలలోకి వచ్చి భక్తుల సమస్యలకు పరిష్కారం







చూపుతారని నమ్ముతారు. స్వామివారిని దర్శించుకోవడానికి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు వసతి గృహాలు లేక తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థాన రూపురేఖలే మారుస్తామంటూ కొండగట్టు అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వేస్తూ నిధులను కేటాయిస్తున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వాగ్దానం ఇచ్చిన ప్రయోజనం లేకపోయింది. బిఆర్ఎస్ పార్టీ అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన పగ్గాలు చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నా కొండగట్టు అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్న వాదనలను అంజన్న భక్తులు వ్యక్తపరుస్తున్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చారు. 96 వసతి గృహాలు దీక్ష విరమణ మండపం కోసం టీటీడీ నిధుల నుండి దాదాపుగా 35 కోట్లను కేటాయిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువరించి,జనవరి 3న శంకుస్థాపన పూర్తి చేశారు. ముందుగా ఈ అభివృద్ధి పనులకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కొంత కాలం గడిచాక ఇది ఒక రాజకీయ ఎత్తుగడగా అభివర్ణించుకుంటూ వస్తున్నారు. అయితే లక్షలాదిమంది భక్తులు అంజన్న దర్శనం చేసుకుంటూ కోట్లాది ఆదాయం ఉన్నా.... అభివృద్ధి మాత్రం సున్నా.... అన్న వాదనలు లేకపోలేదు. పార్టీలు మారుతున్న అంజన్న ఆలయ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే ఉంది. కొండగట్టు అంజన్నను రాజకీయ పార్టీలు రాజకీయ ఎజెండాగా వారి స్వార్థాలకు వాడుకుంటున్నారని భక్తులు మండి పడుతున్నారు. ప్రాంతీయ వాదనలకు ఫుల్ స్టాప్ పెడుతూ అంజన్న" వసతి" గృహాలపై రాజకీ రంగు పార్టీల ఎత్తుగడలకు చెక్ పెట్టి అన్ని పార్టీలు కలిసి అంజన్న ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని, భక్తుల సౌకర్యాలకు ఇబ్బందులు కలగకుండా చూసి కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానన్ని పర్యాటక కేంద్రంగా మలచి సకల సౌకర్యాలతో కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనాన్ని భక్తులకు కల్పించాలని అంజన్న భక్తులు వేడుకుంటున్నారు.

మిగతా 2 లో

# అంజన్న "వసతి" గృహాలపై రాజకీయ రంగు

మొదటిపేజీ తరువాయి

### పొన్నం జనసేన మధ్య మాటల యుద్ధం

మంత్రి పొన్నం ప్రభాకర్ జనసేన పార్టీ నాయకులు మధ్య మాటల యుద్ధం సాగుతూనే ఉంది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నగరంలో తలపెట్టదలిచిన బహిరంగ సభను ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ పలు వ్యాఖ్యలు చేసింది అందరికీ విధితమే. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు నవ నిర్మాణ సభను నిర్వహించడం రాష్ట్ర మనోభావాలను అగౌరవ పరచడమే అని పొన్నం ప్రభాకర్ అభ్యంతరం తెలిపారు. తెలంగాణ ప్రజలకు దివంగత జానపద గాయకుడు గద్దర్ ఆత్మకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర ఏర్పాటు వ్యతిరేకిస్తూ మాట్లాడిన గత వాక్యాలను ఆయన ప్రస్తావించారు. రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్రంలో పలు కార్యక్రమాలకు, బిజెపి యొక్క రాజకీయ ఏజెండాకు ఉపయోగపడేలా ఆయన చర్యలు ఉన్నట్లు మంత్రి పొన్నం మండిపడ్డారు. ఇదిలా ఉంటే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ లోని తెలంగాణ మీ అయ్య జాగీరా? అనే పదం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. తెలంగాణలో ఉంటాం. తెలంగాణలో పోటీ చేస్తాం. తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుంది. అనే మాటలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని లేపాయి. దీనికి తగ్గట్లుగా మంత్రి పొన్నం ప్రభాకర్ అవును బరాబర్ తెలంగాణ మా అయ్య జాగీరే... అంటూ రీకౌంటర్ ఇచ్చారు. అయితే చిలికి చిలికి చినుకు తుఫానుగా మారినట్లు మాటల యుద్ధం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పై పడినట్లు అయ్యింది. ఎనిమిది నెలలు గడుస్తున్న వసతి గృహాల టెండర్ కాకపోవడం దీనికి నిదర్శనంగా ప్రజలు భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ తెలంగాణలో తన ఉనికి కోసమే కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలోని వసతి గృహాల నిర్మాణానికై టీటీడీ నిధుల నుండి 35 కోట్ల రూపాయలను కేటాయించినట్లు కాంగ్రెస్ శ్రేణులు గుసగుసలాడుతున్నారు .ఇది ఇలా ఉంటే తనకు పునర్జన్మ ఇచ్చి, ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా అవ్వడానికి తన ఇష్ట దైవమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా పర్యటలో భాగంగా అన్న విషయం అందరికీ తెలిసిందే.

### వసతి గృహాలు లేక భక్తుల ఇబ్బందులు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శించుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. తెలంగాణలో శైవ క్షేత్రంగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించిన భక్తులు దారి మధ్యలో ఉన్న నల్లగొండ నరసింహ స్వామికి మొక్కులు చెల్లించి సాయంత్రం కాలం వేళలో కొండగట్టు చేరుకొని నిద్ర చేయడం ఆనవాయితీగా వస్తున్న పద్ధతి. అయితే ఈ మధ్యకాలంలో శిథిలావస్థకు చేరుకున్నాయన్న ఆలోచనతో హనుమాన్ నిలయ వసతి గృహాలు వాడుకలో లేవు. కొండగట్టు గుట్టపై 20 వసతి గృహాలు ఉండగా అందులో పారిశుద్ధ, ఇతర అవసరాలకు నాలుగు రూములు వాడకంలో ఉండగా 16 రూములు అందుబాటులో ఉండడం అంజన్న భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గుట్ట పైన రూములు అందుబాటులో లేకపోవడంతో కిందికి వెళ్లిన భక్తుల జేబులకు చిల్లు పడడం తప్పడం లేదు. ఆంజనేయస్వామిని దర్శిచుకుంటే శని బాధలు తోలుగుతాయన్న ప్రగాఢ విశ్వాసం భక్తులలో వున్న కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రానికి వెలితే జేబులో వున్న లక్ష్మి దేవి మాత్రం తరాలుతుందనే అపఖ్యాతిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తీసుకువచ్చారన్న అభిప్రాయాన్ని భక్తులు వ్యక్తం చేస్తున్నారు. దీనికి తగ్గట్టుగా కొండగట్టు గుట్టపై వసతి గృహాలు అందుబాటులో లేకపోవడం కొండగట్టు గుట్ట కింద ఉన్న ప్రైవేట్ వసతి గృహాలు అందిన కాడికి దండుకోవడమే దీనికి నిదర్శనం.

### స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపేనా?

మంత్రి పొన్నం ప్రభాకర్ కు జనసేన పార్టీ నాయకుల మధ్య మాటల యుద్ధం జరుగుతుంటే కొండగట్టు అభివృద్ధి పై స్థానిక ఎమ్మెల్యే మాత్రం నోరు మెదపడం లేదు.పొన్నం ప్రభాకర్ కు ఆప్త మిత్రుడిగా ఉన్న మేడిపల్లి సత్యం పవన్ కళ్యాణ్ కు మిత్ర భావన తోటే కొనసాగుతున్నారు. కొండగట్టు అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన సమయం వరకు పవన్ కళ్యాణ్ తో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఅడుగులో అడుగు వేశారు. వసతి గృహాల శంకుస్థాపన అనంతరం వేగానికి బ్రేకులు పడినట్లు అయింది. ఇది ఇలా ఉంటే పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ జనసేన పార్టీపై,జనసేన పార్టీ అధినేతపై అస్త్రాలు సంధిస్తూ ఉంటే మెడిపెల్లి సత్యం మాత్రం మౌనం పాటిస్తున్నారు. స్థానిక నాయకుల సూచన మేరకు గిరి ప్రదక్షణ రహదారి ఏర్పాటు మౌలిక వాసతులపై జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో మాట్లాడి కొత్త ఊరట కల్పించిన కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం కోసం రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన భక్తుల నుండి విమర్శలు మాత్రం తప్పడం లేదు. కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి కుంటుపడటం, సౌకర్యాల లేమి, అధికారుల, సిబ్బంది చేతి వాటానికి సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ అయ్యి రచ్చకెక్కడం, భక్తుల జేబులు గుల్ల చేయడం అంజన్న భక్తుల విమర్శలకు నిదర్శనంగా నిలిచాయి. అయితే జనసేన పార్టీ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏకీభవిస్తారా?

---

# ప్రజాపాలనకు 1000 రోజులు.. తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధికి స్వర్ణయుగం

మొదటిపేజీ తరువాయి

**వేములవాడ,సెప్టెంబర్,01:ప్రజాజ్యోతి.**

ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, వేములవాడ సీనియర్ నాయకుడు కూరగాయల కొమురయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ప్రజా పాలనకు కొత్త నిర్వచనం లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ మహిళల కుటుంబ భారం తగ్గించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు.రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నరకం ధాన్యానికి బోనస్, ధాన్యం కొనుగోళ్లు వంటి కార్యక్రమాలతో రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు.యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలు, పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపిస్తోందని తెలిపారు.వేములవాడ అభివృద్ధికి ఆది శ్రీనివాస్ ఒక ప్రత్యేక శక్తి వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని కూరగాయల కొమురయ్య అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుంటే.. వేములవాడ నియోజకవర్గంలో ఆది శ్రీనివాస్ ఆ అభివృద్ధిని ప్రజల గడప వద్దకు తీసుకెళ్లే బాధ్యతను భుజాన వేసుకున్నారని అన్నారు.ఆది శ్రీనివాస్‌కు పదవి కంటే ప్రజలే ముఖ్యమని, ప్రజా సమస్యలే తన ఎజెండాగా పనిచేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు జరిగేలా నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ నిధులు సాధిస్తున్నారని తెలిపారు.కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సాగునీటి రంగానికి బలం చేకూరుస్తున్నారని అన్నారు. రైతుల సాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సొంత స్థలం లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వివిధ సామాజిక వర్గాలకు కమ్యూనిటీ హాళ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.

### రాజన్న క్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక ముద్ర

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి విషయంలోనూ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని కొమురయ్య అన్నారు. రాజన్న ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ పరిసరాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు.రాజన్న ఆలయం ముందు స్థల సేకరణ, రోడ్ల విస్తరణ వంటి పనులతో వేములవాడ పట్టణ అభివృద్ధికి కొత్త రూపు వస్తోందన్నారు. రెండో వంతెన నిర్మాణం పూర్తి కావడం వేములవాడ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అభివృద్ధి కార్యక్రమమని అన్నారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపడంతో పాటు ప్రజల రాకపోకలకు మరింత సౌలభ్యం కలిగిందన్నారు.వేములవాడ అభివృద్ధి కోసం ప్రతి బడ్జెట్‌లో నిధులు సాధించేందుకు ఆది శ్రీనివాస్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. నియోజకవర్గ అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యకర్తకు కష్టం వస్తే.. 'నేనున్నా' అనే నాయకుడుఆది శ్రీనివాస్ ప్రత్యేకత కేవలం అభివృద్ధి పనులు చేయడంలోనే లేదని, పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా చూసుకోవడంలోనూ ఉందని కూరగాయల కొమురయ్య అన్నారు."అన్నా" అని కార్యకర్త పిలిస్తే.. "నేనున్నా" అంటూ భరోసా ఇచ్చే నాయకుడు ఆది శ్రీనివాస్ అని అన్నారు. కార్యకర్త కష్టంలో ఉన్నప్పుడు ముందుండి అండగా నిలబడటం, కార్యకర్తల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు ప్రయత్నించడం ఆయనకు సహజ స్వభావమన్నారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి గౌరవించే నాయకత్వం ఆది శ్రీనివాస్‌దని, అందుకే ఆయనకు కార్యకర్తల నుంచి అపారమైన అభిమానం, ప్రజల నుంచి విశ్వాసం లభిస్తోందని అన్నారు.అధిష్టానం గుర్తించాల్సిన సమయం వచ్చిందిప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేసే ఇలాంటి నాయకుడి సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని కూరగాయల కొమురయ్య అన్నారు.ప్రభుత్వ విప్‌గా పార్టీకి, ప్రభుత్వానికి సమన్వయకర్తగా పనిచేస్తూ.. ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్‌కు భవిష్యత్తులో మరింత కీలకమైన బాధ్యతలు అప్పగించాలని కోరారు.ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి లభిస్తే వేములవాడ నియోజకవర్గానికే కాకుండా ఉమ్మడి కరీంనగర్ ప్రాంతానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆయనకు ఉన్న పరిపాలనా అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం, కార్యకర్తలపై ఉన్న మమకారం, అభివృద్ధిపై ఉన్న దృష్టి ప్రభుత్వానికి మరింత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కృపాకటాక్షాలతో ఆది శ్రీనివాస్‌కు త్వరలోనే మంత్రి పదవి లభించాలని, మరింత ఉన్నతమైన పదవుల్లో ప్రజలకు సేవ చేసే అవకాశం కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని కూరగాయల కొమురయ్య తెలిపారు.రాజన్న ఆశీస్సులతో.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ నియోజకవర్గం అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లు సాధించాలని ఆయన ఆకాంక్షిచారు.

ప్రజాజ్యోతి

బుధవారం 02 సెప్టెంబర్ 2026

# వాస్తు రంగంలో కృష్ణారావు విజయ ప్రస్థానం

## - 90 శాతం వైకల్యం ఉన్నా.. సంకల్పంతో ముందుకు- 23 ఏళ్లలో 3 వేలకు పైగా వాస్తు ప్లానింగ్‌లు- ఇప్పటికే మూడు అవార్డులు..

## - తాజాగా చెన్నైలో రాష్ట్రపతి కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపిక

**సుల్తానాబాద్, సెప్టెంబరు 1:( ప్రజా జ్యోతి)**

వైకల్యం శరీరానికే తప్ప.. సంకల్పానికి కాదని నిరూపిస్తున్నారు కాట్నపల్లి గ్రామానికి చెందిన పురం వెంకట కృష్ణారావు. 90 శాతం వైకల్యం ఉన్నప్పటికీ తనలోని ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని.. దానినే తన ప్రయాణంగా మార్చుకున్నారు. ఎన్నో సవాళ్లు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. శారీరక ఇబ్బందులను అధిగమిస్తూ వాస్తు రంగంలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగారు. నేడు మూడు రాష్ట్రాల్లో వాస్తు ప్లానింగ్ సేవలు అందిస్తూ 3 వేలకు పైగా ప్లానింగ్‌లు పూర్తి చేశారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఇప్పటికే మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకున్నారు. తాజాగా రాష్ట్రపతి కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును ఈ నెల 5న తమిళనాడు రాష్ట్రం చెన్నైలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు.

### అవకాశం కోసం ఎదురుచూడలేదు.. అవకాశాన్ని సృష్టించుకున్నారు

కృష్ణారావు జీవిత ప్రయాణాన్ని పరిశీలిస్తే.. వైకల్యాన్ని సాకుగా చూపుకుని వెనుకడుగు వేయడం ఆయనకు తెలియదు. తనలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి ఏదో ఒక రంగంలో స్థిరపడాలనే ఆలోచనతో ముందుకు సాగారు. ఈ క్రమంలో వాస్తు రంగాన్ని ఎంచుకున్నారు.

### 2003లో వాస్తు ప్లానింగ్ రంగంలోకి అడుగుపెట్టినప్పుడు

ఆయన ముందున్నది సవాళ్లతో కూడిన ప్రయాణమే. కొత్త రంగం కావడం ఒకవైపు.. శారీరక వైకల్యం మరోవైపు. అయినా ఏదీ ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేదు. సుల్తానాబాద్‌లో 'కృష్ణ సాయి గృహ వాస్తు ప్లానర్' పేరుతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి తన సేవలను ప్రారంభించారు.

### ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఉన్న సేవలు.. క్రమంగా విస్తరించాయి.

ప్రజల నుంచి లభించిన ఆదరణ, నమ్మకం ఆయనను మరింత ముందుకు నడిపించాయి. అనంతరం పెద్దపల్లిలోనూ కార్యాలయం ఏర్పాటు చేసుకుని సేవలను విస్తరించారు.

### వేలాది ప్లానింగ్‌లు.. మూడు రాష్ట్రాల్లో సేవలు

ఒకటి రెండు కాదు.. ఏకంగా 3 వేలకు పైగా వాస్తు ప్లానింగ్‌లు చేయడం ఆయన సుదీర్ఘ ప్రస్థానానికి నిదర్శనం. తెలంగాణలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లోనూ పలు ప్రాంతాలకు వెళ్లి వాస్తు ప్లానింగ్ సేవలు అందించారు.

### ప్రతి ప్లానింగ్‌ను ఒక సవాలుగా తీసుకుని పనిచేయడం..

స్థల పరిస్థితులను పరిశీలించడం.. నిర్మాణ అవసరాలను అర్థం చేసుకోవడం.. వాస్తు ప్రణాళిక రూపొందించడం వంటి అంశాల్లో తన అనుభవాన్ని ఉపయోగించారు. సంవత్సరాలు గడిచేకొద్దీ ఆయన అనుభవం పెరిగింది. అదే సమయంలో ప్రజల్లో ఆయనపై నమ్మకం కూడా బలపడింది. 23 ఏళ్లుగా ఒకే రంగంలో కొనసాగుతూ వేలాది ప్లానింగ్‌లు చేయడం ఆయనకు వాస్తు రంగంపై ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### అవార్డులు.. ఒక్కో మెట్టు ఎక్కిన గుర్తింపు

కృష్ణారావు ప్రస్థానంలో అవార్డులు ప్రత్యేక అధ్యాయంగా నిలిచాయి. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా వరుసగా పురస్కారాలు లభించాయి.

### 2014 మే 27న తెలంగాణ సంఘమిత్ర బుక్ రికార్డు

అవార్డు ఆయనకు తొలి ప్రధాన గుర్తింపుగా నిలిచింది. ఆ తర్వాత అదే ఏడాది జూలై 30న తెలంగాణ స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డును అందుకున్నారు. ఇక్కడితో ఆయన అవార్డుల ప్రస్థానం ఆగలేదు. వాస్తు రంగంలో నిరంతరం సేవలు కొనసాగిస్తూ.. తన అనుభవాన్ని పెంచుకుంటూ ముందుకు సాగారు. సుదీర్ఘకాలంగా చేసిన సేవలకు గుర్తింపుగా 2025లో తెలుగు బుక్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. ఇలా ఇప్పటివరకు మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులు ఆయన ఖాతాలో చేరాయి.

### తాజాగా మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం ఆయనను వరించింది.

నాలుగో గుర్తింపుగా.. గోల్డెన్ వరల్డ్ అవార్డు వాస్తు రంగంలో 23 ఏళ్లుగా చేస్తున్న సేవలు, 3 వేలకు పైగా వాస్తు ప్లానింగ్‌లు, సాధించిన గుర్తింపును పరిగణనలోకి తీసుకుని కృష్ణారావును రాష్ట్రపతి కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 5న శనివారం చెన్నైలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఇప్పటికే మూడు అవార్డులు అందుకున్న కృష్ణారావుకు తాజాగా మరో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించనుండటంతో ఆయన అభిమానులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఒక గ్రామం నుంచి మొదలైన ప్రయాణం.. మూడు రాష్ట్రాలకు విస్తరించడం..

వేలాది ప్లానింగ్‌లు చేయడం.. వరుసగా పురస్కారాలు అందుకోవడం.. ఇప్పుడు మరో అవార్డుకు ఎంపిక



కావడం.. ఇలా కృష్ణారావు ప్రస్థానం ఒక్కో మైలురాయిని దాటుకుంటూ సాగుతోంది.






### 90 శాతం వైకల్యం.. అయినా ఆత్మవిశ్వాసమే ఆయుధం

కృష్ణారావు విజయగాథలో అందరి దృష్టినీ ఆకర్షించే అంశం ఆయనకు ఉన్న 90 శాతం వైకల్యం. శారీరక పరిమితులు ఉన్నప్పటికీ వాటిని తన జీవితానికి పరిమితులుగా భావించలేదు. తనకు సాధ్యమైన రంగాన్ని ఎంచుకుని అందులోనే నిరంతరం కృషి చేశారు. వివిధ ప్రాంతాలకు ప్రయాణించాల్సి వచ్చినా.. కొత్త వ్యక్తులను కలవాల్సి వచ్చినా.. వారి అవసరాలను అర్థం చేసుకుని ప్లానింగ్‌లు రూపొందించాల్సి వచ్చినా.. తన పనిని మాత్రం ఆపలేదు. 'నాకు వైకల్యం ఉంది' అనే ఆలోచన కంటే 'నేను చేయగలను' అనే నమ్మకానికే ఆయన ప్రాధాన్యమిచ్చారు. అదే నమ్మకం నేడు ఆయనను అవార్డుల స్థాయికి తీసుకెళ్లింది. అనుభవాన్ని తనతోనే ఆపకుండా.. పుస్తకంగావాస్తు రంగంలో రెండు దశాబ్దాలకు పైగా పనిచేసిన కృష్ణారావు తన అనుభవాన్ని తనకే పరిమితం చేయలేదు. తాను నేర్చుకున్న విషయాలు, చేసిన అధ్యయనం, వాస్తు ప్లానింగ్‌లో పొందిన అనుభవాన్ని ఇతరులకు అందించాలనే ఉద్దేశంతో వాస్తు పుస్తకాన్ని రచించారు. వాస్తుపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు తన అనుభవాన్ని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఒకవైపు వాస్తు ప్లానింగ్ సేవలు అందిస్తూనే.. మరోవైపు రచన ద్వారా తన అనుభవాన్ని పంచుకుంటున్నారు.

### తల్లిదండ్రుల ప్రోత్సాహం.. కుటుంబం అండ

కాట్నపల్లి గ్రామానికి చెందిన పురం రాజు సౌజన్‌రావు, అరవింద రత్నం దంపతులకు ముగ్గురు కుమారులు. వారిలో చిన్న కుమారుడైన పురం వెంకట కృష్ణారావు వాస్తు రంగాన్ని ఎంచుకున్నారు. తన ప్రయాణంలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉపయోగపడిందని ఆయన పేర్కొంటున్నారు. ఎన్ని సవాళు ఎదురైనా కుటుంబం అండగా నిలవడంతో మరింత ధైర్యంగా ముందుకు సాగగలిగానని చెబుతున్నారు.

### కాట్నపల్లి నుంచి.. అవార్డుల వేదిక వరకు

ఒక గ్రామానికి చెందిన వ్యక్తిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన కృష్ణారావు.. నేడు మూడు రాష్ట్రాల్లో వాస్తు ప్లానింగ్ సేవలు అందించే స్థాయికి చేరుకున్నారు. 23 ఏళ్ల కాలంలో 3 వేలకు పైగా ప్లానింగ్‌లు చేయడం, మూడు అవార్డులు అందుకోవడం, ఇప్పుడు నాలుగో ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక కావడం ఆయన కృషికి నిదర్శనం. 2014 మే 27 తెలంగాణ సంఘమిత్ర బుక్ రికార్డు అవార్డు2014 జూలై 30 తెలంగాణ స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు2025 తెలుగు బుక్ ఐకాన్ అవార్డు2026 రాష్ట్రపతి కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపికఇలా అవార్డుల పరంపర కొనసాగుతోంది. 90 శాతం వైకల్యం.. 23 ఏళ్ల వాస్తు అనుభవం..3 వేలకు పైగా ప్లానింగ్‌లు.. మూడు అవార్డులు.. తాజాగా నాలుగో ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక.. ఇవన్నీ కలిపి పురం వెంకట కృష్ణారావు విజయగాథను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. శారీరక పరిమితులను అధిగమించి తనకు నచ్చిన రంగంలో అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు తప్పక వస్తుందని ఆయన ప్రస్థానం చెబుతోంది. కాట్నపల్లి నుంచి ప్రారంభమైన ఆయన ప్రయాణం.. ఇప్పుడు చెన్నైలోని అవార్డు వేదిక వరకు చేరడం వెనుక ఉన్నది ఒక్కటేవైకల్యాన్ని కాదు.. తన సంకల్పాన్ని నమ్మిన పట్టుదల.

ప్రజాజ్యోతి



# పెన్షన్ బిక్ష కాదు, ఉద్యోగుల హక్కు

## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల విజయ్ కుమార్

**చొప్పదండి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి):**

పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని,పదవి విరమణ అనంతరం ఉద్యోగుల ఆర్థిక భద్రతకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వెంటనే రద్దు చేయాలని జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు ముల్కల విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీజీఈ జెఏసి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. 2004లో అప్పటి వైఎస్ సర్కార్ సెప్టెంబర్ 1న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను వర్తింపజేస్తూ జీవో-653 జారీ చేసి రాష్ట్రంలోనిఉద్యోగులందరినీ రోడ్డున పడేసిందన్నారు.అసెంబ్లీ ఎన్నికల ముందు సీపీఎస్‌ను రద్దుచేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ మౌనం పాటిస్తుందన్నారు.2003లో నోటిఫికేషన్లు విడుదలై,ఆతర్వాత నియమితులైన ఉద్యోగులకు పాత పింఛన్ అమలు చేయాలని ఇటీవలే హైకోర్టు తీర్పునిచ్చినా సర్కార్ ఖాతరు చేయడం లేదన్నారు.సీపీఎస్‌ను రద్దు చేస్తామన్న హామీతో రాజస్థాన్,ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేశాయని తెలిపారు. తెలంగాణలో రద్దు చేయకపోవడంతో ఉద్యోగుల్లో అసహనం,ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయని అన్నారు. వెంటనే సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని,ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




## రైతుల వ్యవసాయ అవసరాలకు సహకార సంఘం ద్వారా రుణాలు

### - రూ.31.80లక్షల విలువ గల చెక్కులు

### అందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

రైతుల వ్యవసాయ అవసరాల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర రుణాలు మంజూరు చేసినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంథని సంఘ కార్యాలయంలో రుణాలు మంజూరైన రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య తో కలిసి రుణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పనులకు అవసరమైన ఆర్థిక సహకారం అందించడమే సహకార సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం సహకార సంఘం ద్వారా మరిన్ని రుణ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్షవేన సంతోష్ కు రూ. 7. 80లక్షలు, మీసాల రవి, పర్షవేన బాలరాజు, నాగుల జగన్, అనవేన రాజేశ్వరి లకు రూ. 6లక్షల చొప్పున మంజూరైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు రుణ లబ్ధిదారులు పాల్గొన్నారు.





## వేములవాడ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**వేములవాడ,సెప్టెంబర్,01:ప్రజాజ్యోతి.**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు రాంబాబు నాయక్ మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భీమేశ్వర వసతి గృహం వద్దకు






చేరుకున్న చైర్మన్‌కు పోలీసు సిబ్బంది గార్డ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. ఆలయానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డీఈవో ప్రతాప నవీన్ కుమార్ వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ వీర ప్రసాద్, పీఆర్వో పెరుక శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, నరేందర్, ఆలయ ఉద్యోగులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న ఓదాల ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ షూలు పంపిణీ

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**



మంథని మండలం చిన్న ఓదాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ యూనిఫామ్ లో భాగంగా మంగళవారం స్కూల్ షూలు అందించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ స్కూల్స్ లో చదువుతున్న పిల్లలపైన ఎంతో శ్రద్ధ వహించి స్కూల్ డెవలప్ చేస్తూ పిల్లలకు పొద్దున టిఫిన్ పెట్టిస్తూ ఇంత మంచి కార్యక్రమాలు చేయడం హర్షనీయమని సర్పంచ్ నాగుల శారదరాజయ్య గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగుల శారదరాజయ్య, ఉప సర్పంచ్ వేముల శ్రవణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుశారద, ఉపాధ్యాయురాలు జ్యోతి, స్కూలు పిల్లలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




# హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ లో జరిగే రెడ్ల నిరసన దీక్షను విజయవంతం చేయాలి....

## - వాల్ పోస్టర్ల ను ఆవిష్కరించిన రెడ్డి సంఘం నాయకులు

**గంభీరావుపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సేవా సంక్షేమ సంఘం లో మంగళవారం ,రెడ్డి జాగృతి,రెడ్డి సంఘం తెలంగాణ,రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టనున్న "రెడ్ల నిరసన దీక్ష" వాల్ పోస్టర్లను రెడ్డి సంఘం నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని,రైతు భీమాను ప్రభుత్వమే కొనసాగించాలని,గత ప్రభుత్వం రెడ్డి హాస్టళ్లకు బుద్దేల్ లో కేటాయించిన 15 ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం క్యాన్సిల్ చేసింది. ఆ భూమిని అక్కడే రెడ్డి కులస్తులకు ఇవ్వాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను ప్రభుత్వ అన్ని విభాగాలలో అమలు చేయాలని, ప్రధాన డిమాండ్లను జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ నిరసన దీక్ష కు రెడ్డి కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రెడ్డి సంఘం సభ్యులకుపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు గడ్డమీద ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఎల్లారెడ్డి, పోచిరెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, లింగ రెడ్డి గారి సురేందర్ రెడ్డి, చల్ల కృష్ణారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, సత్యం రెడ్డి తో పాటు పలువురు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

## - ఎస్సై బి రామ్మోహన్

**కొనరావుపేట, ఆగస్టు.01(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని మూలవాగు వద్ద ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కొనరావుపేట పోలీసులు పట్టుకున్నారు.నిమ్మపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీనివాస్, పెంట కరుణాకర్, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన ఎస్సై బి రామ్మోహన్,ఆధ్వర్యంలో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రెండు జాన్డీర్ ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేశారు.ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






# పెన్షన్ విద్రోహం- ఉద్యోగ జాక్ జేఏసి నిరసన...

## - సిపిఎస్ రద్దు చేసి-పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలని ఉద్యోగుల డిమాండ్..

## - సిరిసిల్ల కలెక్టర్ ప్రాంగణం వద్దకు నల్ల బ్యాడ్జిలతో కదిలిన ఉద్యోగులు...






**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరు మంగళవారం సిపిఎస్ విధానం రద్దు చేసి ఒపిఎస్ విధానం అమలు చేసి పాత పెన్షన్ పునరుద్దరణ చేయాలని భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల టీజీఈజేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆందోళనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ చైర్మన్ శ్రీ ఎలుసాని ప్రవీణ్ కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో అన్ని శాఖల నుండి ఉద్యోగ సంఘాల నాయకులు హాజరై నల్ల బ్యాడ్జిలు ధరించి సిపిఎస్ కు వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, కన్వీనర్ నాయకులు మాట్లాడుతూ తామేమి కొత్త కోరికలు కోరడం లేదని ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను, మేనిఫెస్టో లో ఉన్న అంశాన్నే అమలు చేయాలని కోరుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాడి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఇంకా ఎన్నో హామీలు మిగిలి ఉన్నాయని, 6 డిఏలు పెండింగ్లో ఉన్నాయని, 10 వేల కోట్ల బకాయిలు, నూతన పిఆర్సీ, హెల్త్ కార్డులు ఇలా ఎన్నో సమస్యలు, సమస్యలుగానే ఉంటున్నాయని, ప్రభుత్వం వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఇంకా ఉధృతం అవుతాయని తెలిపారు. ఈ నెల 10న ఛలో హైదరాబాద్ ప్రోగ్రాం ద్వారా కనివినీ ఎరుగని రీతిలో, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉద్యమాలకు శ్రీకారం చూడతానని తెలిపారు. కలెక్టరెట్ ప్రాంగణంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ సంఘాలైన టీజీఓ టిఎన్జిఓ ఉపాధ్యాయ సంఘాలు, హెడ్ మాస్టర్ల సంఘం, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగుల సంఘం, పెన్షనర్స్ సంఘ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున నినాదాలు చేసిన అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ.జి. నగేష్ ని మెమోరాండం సమర్పించి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాల్సిందిగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గాజుల సుదర్శన్, ఎం.డి రియాజ్, బొల్గం సాగర్, అహ్మద్ అబ్దుల్ రసూల్, వి.చంద్రకళ, ఎ.కవిత, ఎల్.మోతిలాల్, జి.అనిల్ కుమార్, ఆర్.శేఖర్, గోపి, పుష్పలత, రాజు, జయంత్ కుమార్, లక్ష్మణ్, సాయికిరణ్, ప్రవీణ్, శివ, కార్తీక్, రాజేష్, నరేందర్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే పక్కన చెట్ల పెంపకం కోసం కన్నాల నర్సరీ నుంచి మొక్కలు పంపిణీ

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల శివారులో నిర్మిస్తున్న నేషనల్ హైవే పక్కన చెట్లు పెంచేందుకు కన్నాల నర్సరీ నుంచి మొక్కలను సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ మంగళవారం పంపిణీ చేశారు. నాగపూర్ నుండి వరంగల్ 4వే జాతీయ రహదారి కన్నాల, పందులపల్లి శివారు నుంచి నిర్మిస్తున్నారు. కన్నాల పరిధిలో ఈ జాతీయ రహదారికి ఇరువైపులా చెట్ల పెంపకం కోసం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీ (మొక్కల పెంపక కేంద్రం) నుండి సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ మొక్కలు అందిచారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, వనసేవక్ స్వప్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సీపీఎస్ రద్దు చేయాలి.. ఓపీఎస్ పునరుద్ధరించాలనీ ఉపాధ్యాయుల నిరసన

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం రోజు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పురనిద్ధరించాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి శ్రీను, సురేష్, శ్రీనివాస్, దావీద్, సంజీవ్, శ్రావణ్ పాల్గొన్నారు.



# సిపిఎస్ పెన్షన్ వ్యతిరేక దినం నిరసన తెలియజేసిన ఉద్యోగులు



**తిమ్మాపూర్, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనిలో మంగళవారం టీఎన్జిఓ యూనియన్ తిమ్మాపూర్ అలాగే గన్నేరువరం యూనిట్ గెజిటెడ్ అధికారుల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర టీజీఇ జేఏసీ పిలుపు మేరకు మంగళవారం లంచ్ టైమ్ లో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సిపిఎస్ పెన్షన్ వ్యతిరేక దినం సెప్టెంబర్ ఒకటవ తేది సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సీపీస్ విధానం వల్ల ఉద్యోగులకు ఎదురవుతున్న సమస్యలు, భవిష్యత్ భద్రతపై ప్రభావం,ఆర్థిక భద్రత వంటి అంశాలపై నిరసనన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ యూనిట్ అధ్యక్షులు పోలు కిషన్,జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు,రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, తిమ్మాపూర్ యూనిట్ కోశాధికారి అశోక్ రెడ్డి, టింగో జిల్లా నాయకులు గంగారపు రమేష్,టీజీవో రాష్ట్ర నాయకులు మామిడి రమేష్,రామచంద్ర రెడ్డి ఎన్టీపిఏ ల సంఘం కార్యదర్శి,సరిత, కరుణ,రవీంద్ర స్వామి,యుగేందర్ రెడ్డి,పి శ్రీను,కె శ్రీను, అజ్గర్,నాల్గవ తరగతి అధ్యక్షులు బుర్ర రాజయ్య, కార్యదర్శి చిర్ర రాజయ్య,రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, తదితర నాయకులు అధికారులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫాం పంపిణీ

**గంగాధర సెప్టెంబర్ 01: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 46 మంది విద్యార్థులకు మంగళవారం స్కూల్ యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కొలెపాక కవిత - మల్లేష్ హాజరయ్యారు. సర్పంచ్ కవిత మాట్లాడుతూ .. విద్యార్థులు ఉన్నతంగా చదవి, ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

### - ఎస్సై, కానిస్టేబుల్, ఎఫ్‌బీఓ, జీపీవో ఉద్యోగాల కోసం 100 రోజుల ఉచిత కోచింగ్

### - టీఆర్పీ జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి:**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మెరుగు చందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎస్సై, కానిస్టేబుల్, ఎఫ్‌బీఓ, జీపీవో తదితర ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మెరుగు చందర్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ అఖిల్ పాషా ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో 100 రోజుల ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. శిక్షణకు సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వాట్సాప్ గ్రూపులో చేరి తమ పూర్తి వివరాలను పంపించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 9700577556 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సతీష్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీ కాంపెల్లి స్వామి, జిల్లా సెక్రటరీ కుమ్మరి పరమేష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వెంగల కృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల ప్రశాంత్, గోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయలి

## మాతంగి శంకర్ సిపిఎం పార్టీ కార్యదర్శి

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లో సిపిఎం పార్టీ తిమ్మాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ మాతంగి శంకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయలని కామ్రేడ్ మాతంగి శంకర్ డిమాండ్ చేశారు మంగళవారం తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ కార్యదర్శి మాతంగి శంకర్ మాట్లాడుతు గత ఎన్నికల్లో అనేక బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి డబ్బు మద్యం పంపిణీ తో అధికారంలోకి వచ్చారని ఆరోపించారు గత ప్రభుత్వ హయాంలో తిమ్మాపూర్ నుండి పోరండ్ల వరకు డబుల్ సిసి రోడ్డు కోరకు మంజురైన రెండు కోట్ల రూపాయలను ఇప్పటివరకు ఖర్చు చేయకపోవడం ప్రభుత్వం చాతకానీ తనానికి నిదర్శనం అన్నారు.రెండుసార్లు కొబ్బరి కాయలు కొట్టినఎమ్మెల్యే,నాయకులు పనులు చేయడం మాత్రం మరిచి పొయారని ఆవేదన వ్యక్తంచేశారు. రెండున్నర సంవత్సరాలుగా తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు.ప్రైవేటు స్కూల్స్,కాలేజీల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టం తెవాలని డిమాండ్ చేశారు.రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు.పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు తగ్గించి , యాప్ లేకుండా సోసైటిల ద్వారా డైరెక్ట్ గా తీసుకునే విధంగా అందుబాటులో ఉంచాలన్నారు.కళ్యాణలక్ష్మీ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీ ప్రకారం స్వంత జాగలేని పెదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్య, వైద్యాన్ని రంగాన్ని బలోపెతం చెయ్యాలని డిమాండ్ చేశారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే అన్ని పార్టీలను,వర్గాల ప్రజలను రాజకీయాలకు అతీతంగా ఏకం



చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాతంగి వెంకటస్వామి, మాతంగి రాజయ్య,గోపు అయిలయ్య,బోల్ల మొగిళి,మాతంగి రాయమల్లు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

---

## వేములవాడపట్టణసూతారి కార్మిక సంఘంఅధ్యక్ష-ప్రధానకార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నిక

**వేములవాడ,సెప్టెంబర్,01:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో మంగ ళవారం రోజున సుతారి కార్మిక సంఘము ఎన్ని కలు, పొలాస. నరేందర్, నామాల. లక్మిరాజం, నామాల.పోచెట్టి ,తంగేల.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ సుతారి కార్మిక సంఘం లో జరిగిన సంఘ ఎన్నికల్లో ముక్కెర రమేష్,అధ్యక్షులుగా,బొల్లం. దేవరాజులను ప్రధాన కార్యదర్శులుగా సూతారీ కార్మి కులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.వీరితో పాటుగా గౌరవ అధ్య క్షులుగా రామతీర్థపు రవి, ఉపా ధ్యక్షులుగా పిట్టల.దేవయ్య,చిలుకఅంజయ్య,సోమినేనిశ్రీహరి,తోట.రమేష్,గుండం రవి,చింతల్తానం.దేవయ్య,పిట్టల.రాములు,ప్రధాన కార్యదర్శులుగా బొ ల్లం.దేవరాజు, పోసానిశంకర్,కార్యదర్శిజయారపుగంగయ్య ,ప్రచార కార్యదర్శిగా ముక్కెర.తిరుపతి ,కార్యవర్గసభ్యులుగా ఎల్ది నర్సయ్య, శాత్రాజ్పల్లి దేవయ్య,కట్కూరి నర్సయ్య,బండారి దే వయ్య తదితరులనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన పట్టణ సూతారి కార్మి క సంఘం కమీటీనీ ముఖ్య అ తిథులుగాపాల్గొన్నపొలాస.నరేందర్,నామాల.లక్ష్మిరాజం,నామాల పోచెట్టి, తంగెల శ్రీనివాస్ ఘనంగాసన్మానించిఅభినందించారు.

నూతంగా ఎన్నిక కాబడిన కా ర్యవర్గం కార్మికుల ఐక్యతకు, సంఘ అభివృద్ధికి, కార్మికుల సమస్యల పరిష్కారానికి అం కితభావంతో, పట్టుదలతో కృషి చేయాలనిపొలాసనరేందర్,నామాల లక్ష్మిరాజం, నామాల పో చెట్టి, తంగేల శ్రీనివాస్ మాట్లా డుతూ అన్నారు. సూతారి కార్మిక సంఘం అధ్య క్షునిగారెండవసారిఎన్నుకున్నందుకు కార్మి కులకు ముక్కెర.ర మేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి,కార్మికుల ఐ క్యతకు,కార్మికుల సమస్యల ప రిస్కార నికి కృషిచేస్తానని ము క్కెర రమేష్ అన్నారు.



## రైతులకు యూరియా కొరత లేదు

### - మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

**కోనరావుపేట, ఆగస్టు.01(ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండలం లోని రైతులకు యూరియా కొరత లేదని. సింగిల్ విండో పరిధిలో గల సహకార సంఘాలలో సమృద్ధిగా యూరియా నిలువలు ఉన్నాయని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆదేశాల మేరకు డిసిఓ రామకృష్ణ,తో కలిసి ఆయన కోనరావుపేట కొలనూరు సింగిల్ విండో గోదాములలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లయ్య, మాట్లాడుతూ. యూరియా అందుబాటులో ఉన్నదని రైతులందరూ సకలంలో ఆన్లైన్లో బుక్ చేసుకుని యూరియాను పొందవచ్చని తెలిపారు. అతని వెంట కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఉన్నారు.





## గంభీరావుపేట మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఎన్నిక

### - ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ బరుకుటం తిరుపతి

**గంభీరావుపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రములో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ల నిర్మాణంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట రవి మాదిగ పర్యవేక్షణలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల లోని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలు వెంచర్ . గంభీరావుపేట మండల కేంద్రంలో మండల ఇన్చార్జ్ బరుకుటం తిరుపతి అధ్యక్షతన మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ వెయ్యడం జరిగింది అధ్యక్షులుగా తుడుం ప్రశాంత్ మాదిగ అధికార ప్రతినిధి గుండెల్ని కిరణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి చింతల అనిల్ మాదిగ కార్యవర్గ సభ్యులు రాగపురం వెంకటేష్ మంగలి బాలరాజు రావర్తి లక్ష్మణ్ పొందుర్తి సత్తయ్య దుబ్బాక మల్లేశం బంజర రాజు రామడుగు దేవరాజు పల్లె బాలరాజు పుల్లూరి రాజశేఖర్ విరిగి ప్రవీణ్ రాపర్తి బాబు వేల్పుల శేఖర్ జలిగం రాజశేఖర్ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . అలాగే ఎమ్మెస్ పి మండల అధ్యక్షునిగా గుండెల్ని బాలరాజు మాదిగ అధికార ప్రతినిధిగా కత్తుల బాబు మాదిగ నో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఎమ్మెస్పీ జిల్లా నాయకులు కానాపురం లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కన్వీనర్ ఎనగందుల బిక్షపతి మాదిగ టౌన్ అధ్యక్షులు గొల్లపల్లి తిరుపతి ఇరిగి ప్రవీణ్ ఎర్రోళ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# నేరల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు,సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పటిష్ట చర్యలు చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ను మంగళవారం ఆయన వార్షిక తనిఖీ నిర్వహించారు.పోలీస్ స్టేషన్ ప్రాంగణం,పరిసరాల పరిశుభ్రతను పరిశీలించిన ఆయన మొక్కలు నాటారు.తనిఖీలో భాగంగా జనరల్ డైరీ (జీడీ), ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు,క్రైమ్ రికార్డులు,పెండింగ్ కేసుల ఫైళు ్లు,రిసెప్షన్ నిర్వహణ తదితర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు.లాకప్ గదులు,ఆయుధాగారం, భద్రతా



ఏర్పాట్లను తనిఖీ చేశారు.గ్రామాల వారీగా హిస్టరీ షీటర్లు,రౌడీ షీటర్ల కదలికలు, పెండింగ్‌లో ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్ల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాత్రి గస్తీని ముమ్మరం చేయడంతో పాటు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను



త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని తెలిపారు.పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగిస్తూ కోర్టుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసి నిందితులకు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రధాన కూడళ్లు,గ్రామాలు,కాలనీల్లో 'నేను సైతం' ప్రాజెక్టు కింద సీసీ కెమెరాల ఏర్పాటును విస్తరించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.గంజాయి,ఇతర మత్తు పదార్థాల విక్రయాలు,రవాణాపై ఉక్కుపాదం మోపడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్,ఎల్ఎండీ ఎస్ఐ అన్వర్ పాషా,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# తెలంగాణ జలసిరి పనులను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

## -: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష- ప్రజలు, రైతులను భాగస్వామ్యం చేస్తూ భూగర్భ జలాలను పెంచేలా చర్యలు చేపట్టాలి- తెలంగాణ జలసిరి కార్యక్రమం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-01ప్రజా జ్యోతి;**

గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంచే లక్ష్యంతో చేపడుతున్న తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద జిల్లాకు నిర్దేశించిన అన్ని పనులను అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ జలసిరి కార్యక్రమం పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల వారీగా తెలంగాణ జలసిరి కార్యక్రమం కింద చేపట్టాల్సిన పంట కుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ గుంతల నిర్మాణ లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతిని కలెక్టర్ సమీక్షించారు, ఇంకా ప్రారంభం కాని పనులు, నిర్మాణ దశలో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రతి మండలం, ప్రతి గ్రామ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు పంట కుంటలు, ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీచార్జ్ గుంతలు నిర్మించాలని సూచించారు.ప్రస్తుతం తెలంగాణ జలసిరి కార్యక్రమం పురోగతి ఆశించిన స్థాయిలో లేదని పేర్కొన్నారు. పనులను మరింత వేగవంతం చేసి అక్టోబర్ నెలాఖరులోగా జిల్లాకు నిర్దేశించిన పూర్తి లక్ష్యాన్ని సాధించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలను, రైతులను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ ప్రతి గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, రైతుల పొలాల్లో పంట కుంటలు, బోర్‌వెల్స్ వద్ద రీచార్జ్ గుంతలు ఏర్పాటు చేసేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.అవసరమైన పరిపాలనా అనుమతులను వెంటనే జారీ చేసి నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆదేశించారు. రైతులను భాగస్వామ్యం చేస్తూ పంట కుంటల తవ్వకం పనులను వేగవంతం చేయాలని,



గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రతి మండలానికి సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించడంతో పాటు వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.
భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణకు తెలంగాణ జలసిరి కార్యక్రమం ఎంతో కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత పెరిగేలా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.
ఈ సమావేశంలోజడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీమల, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ హక్కును హరించి ఉద్యోగుల భవిష్యత్‌తో ఆటలేనా..?

– నల్ల బ్యాడ్జీలతో 'పెన్షన్ విద్రోహ దినం'.. నినాదాలతో మారుమోగిన పెద్దపల్లి కలెక్టరేట్

– సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి.. డీఏలు విడుదల చేసి పీఆర్సీ అమలు చేయాలి

– సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహాధర్నా.. ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం:

– టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బొంకూర్ శంకర్




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి;**

ఐదేళ్లు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారికి పెన్షన్.. మూడు దశాబ్దాలకుపైగా ప్రభుత్వ సేవలందించిన ఉద్యోగులకు మాత్రం భరోసా లేని భవిష్యత్.. ఇదెక్కడి న్యాయం అంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, కార్మికులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ అనేది కేవలం ఆర్థిక ప్రయోజనం కాదని, ఉద్యోగుల భద్రత, గౌరవానికి సంబంధించిన హక్కు అని స్పష్టం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమం ఆగదని తెలంగాణ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా చైర్మన్ బొంకూర్ శంకర్ హెచ్చరించారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికుల హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి (టీజీఈజేఏసీ) ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పెద్దపల్లి ఐడీఓసీ ఆవరణలో నిర్వహించిన 'పెన్షన్ విద్రోహ దినంచలో కలెక్టరేట్' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. మధ్యాహ్నం 12.30 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద వివిధ సంఘాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అదే ఉద్యోగుల న్యాయమైన హక్కులు నిర్లక్ష్యానికి గురికావడం బాధాకరమన్నారు. సీపీఎస్ విధానం ఉద్యోగుల భవిష్యత్‌ను అనిశ్చితిలోకి నెట్టిందని విమర్శించారు. వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లు పదవిలో ఉన్న రాజకీయ నాయకులకు పెన్షన్ లభిస్తుండగా.. 30 నుంచి 35 ఏళ్లపాటు ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు పెన్షన్ భద్రత లేకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది కేవలం పెన్షన్ సమస్య కాదని, ఉద్యోగుల ఆత్మగౌరవం, భవిష్యత్ భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నాను చారిత్రాత్మకంగా విజయవంతం చేస్తామని హెచ్చరించారు.

**206 సంఘాల ఐక్యతే ఉద్యమ బలం: తూము రవీందర్**

టీజీఈజేఏసీ జిల్లా కన్వీనర్ తూము రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని 206 ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనడం ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. మంగళవారం నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం ప్రభుత్వానికి బలమైన హెచ్చరికగా నిలిచిందన్నారు.

**డీఏలు, పీఆర్సీపై వెంటనే నిర్ణయం తీసుకోవాలి: గండు సురేష్**

టీజీఓ జిల్లా కార్యదర్శి గండు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతే ఉద్యమానికి ప్రధాన బలమన్నారు. సీపీఎస్ రద్దు, డీఏల విడుదల, పీఆర్సీ అమలు వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులంతా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ప్రతి కార్యాలయం నుంచి

**ఉద్యోగుల తరలింపు: అయిరెడ్డి సందీప్‌రెడ్డి**

టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి అయిరెడ్డి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ప్రారంభమైన ఉద్యమం రానున్న రోజుల్లో మరింత ఉధృతమవుతుందని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి కార్యాలయం నుంచి ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. నల్ల దుస్తులు, నల్ల బ్యాడ్జీలతో చేపట్టిన నిరసన ఉద్యోగుల ఆవేదనకు ప్రతీకగా నిలిచిందన్నారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుంచి భారీ సంఖ్యలో ఉద్యోగులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ, టీజీఓ, యూటీఎఫ్, ఇంజనీరింగ్, జిల్లా అధికారుల సంఘం, గ్రామీణ ఉద్యోగుల సంఘం, ట్రెజరీ, పీఏఓ, మెడికల్, వెటరినరీ తదితర సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
బుధవారం 02 సెప్టెంబర్ 2026

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

## - టీజీటీపీఏ అధ్యక్షుడు,తహసీల్దార్ డి. శ్రీనివాస్ డిమాండ్..

**ధర్మారం,సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ పిలుపు మేరకు ధర్మారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.మల్లాపూర్ ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,వివిధ ప్రభుత్వ ఉద్యోగులు వారి కార్యాలయాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.మంగళవారం పెన్షన్ భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విద్రోహ దినం పాటించారు.పెద్దపల్లి జిల్లా టీజీటీపీఏ అధ్యక్షుడు, ధర్మారం తహసీల్దార్ డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో ఉద్యోగులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు,వారి కుటుంబాలకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రతపై ఆందోళన నెలకొంటోందన్నారు.ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీపీఎస్‌ను పూర్తిగా రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగుల హక్కులు, పెన్షన్ భద్రత కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమాలకు ఉద్యోగులంతా ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.




# క్రీడల్లో సత్తా చాటండి.. లక్ష్యాన్ని చేరుకోండి

## విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 1: (ప్రజా జ్యోతి)**

విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి తమ లక్ష్యాలను చేరుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.మంగళవారం సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బిరుదు రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

**బాలికల విభాగంలో పోటీలు**

మంగళవారం బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన



క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సురేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, తిరుపతి, పేట కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్,వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, వెంకటలక్ష్మి, అంజలి,బొల్లి సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, ఇక్బాల్, సంపత్, రాజేష్, సునీత, అజ్జు, రాకేష్, రాజు, అజయ్,తోపాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి మరో అడుగు.. రెండు ప్రధాన రహదారుల విస్తరణ

## - హనుమాన్ టెంపుల్‌పోస్టాఫీస్ వరకు 40 అడుగుల రోడ్డు.

## - అమృత్ పనులను వేగవంతం చేస్తున్నాం: - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పట్టణంలో రహదారుల విస్తరణతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.మంగళవారం పట్టణంలోని శివాలయం నుంచి హనుమాన్ ఆలయం వరకు నిర్మించిన సీసీ రోడ్డు పనులను, హనుమాన్ టెంపుల్ నుంచి పోస్టాఫీస్ వరకు ఉన్న రహదారిని, రజకనగర్‌లోని అంతర్గత రోడ్లను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రోడ్ల నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, ప్రజలకు కలిగే సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ హనుమాన్ టెంపుల్ నుంచి పోస్టాఫీస్ వరకు ఉన్న రహదారిని 40 అడుగులకు విస్తరించి బీటీ రోడ్డుగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. రజకనగర్ ప్రజల విజ్ఞప్తి మేరకు అక్కడి అంతర్గత రోడ్లను 14 అడుగులకు విస్తరించి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సౌకర్యంతో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే మజీద్ నుంచి గట్టపల్లి రోడ్డు వరకు నిర్మాణ దశలో ఉన్న రహదారి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పట్టణంలో అమృత్ పథకం కింద చేపట్టిన మంచినీటి సరఫరా పనులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని విజయరమణారావు అన్నారు. ప్రజల అవసరాలు, స్థానికుల సూచనలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ఆక్స్‌ఫర్డ్ బెస్ట్ టీచర్ అవార్డుకు పారమిత ఉపాధ్యాయుడు

## - గణితశాస్త్ర విభాగంలో జాతీయ ఫైనలిస్ట్‌గా లలిత్ మోహన్ సాహు



**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి )**

పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ స్కూల్ సీనియర్ గణితశాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ హెడ్ లలిత్ మోహన్ సాహు ప్రతిష్ఠాత్మక ఆక్స్‌ఫర్డ్ ఇండియాస్ బెస్ట్ టీచర్స్ అవార్డ్స్2026కు గణితశాస్త్ర విభాగంలో జాతీయ ఫైనలిస్ట్‌గా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా వచ్చిన వేలాది దరఖాస్తుల్లో ఆయన ప్రతిభను గుర్తించిన అవార్డు నిర్వాహకులు జాతీయ స్థాయిలో టాప్10 ఉపాధ్యాయుల్లో ఒకరిగా ఎంపిక చేశారు. తెలంగాణ నుంచి గణితశాస్త్ర విభాగంలో జాతీయ ఫైనల్స్‌కు ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా లలిత్ మోహన్ సాహు నిలిచారు.ఢిల్లీఎన్‌సీఆర్‌లోని శివ్ నాదర్ విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 4న నిర్వహించనున్న జాతీయ ఫైనల్స్‌లో సాహు పాల్గొననున్నారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ జ్యూరీ ముందు తన వినూత్న బోధనా విధానం లి'రిథమిక్ స్టెమ్'లిను ప్రదర్శించనున్నారు. ఫైనల్స్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచే విజేతలకు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో వారం రోజుల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌కు పూర్తి నిధులతో కూడిన స్కాలర్‌షిప్ అందించనున్నారు.గణితం, విజ్ఞానశాస్త్రం, సంగీతాన్ని సమన్వయం చేస్తూ సాహు రూపొందించిన 'రిథమిక్ స్టెమ్' విధానం ద్వారా క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు సులభంగా, ఆసక్తికరంగా, గుర్తుండిపోయేలా బోధిస్తున్నారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసనానికి ప్రాధాన్యమిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనల్లో విద్యార్థులు తమ స్టెమ్ ప్రాజెక్టులను ప్రదర్శించేలా ఆయన మార్గదర్శకత్వం అందిస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.లలిత్ మోహన్ సాహు సాధించిన ఈ ఘనతపై పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.ఎమ్. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, బాలాజీ అభినందనలు తెలిపారు. జాతీయ ఫైనల్స్‌లో విజయం సాధించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# దెబ్బతిన్న విద్యుత్ స్తంభం తొలగింపు.. కొత్త స్తంభం ఏర్పాటు

**ధర్మారం,సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం బోట్లవనపర్తి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ఉపయోగించిన విద్యుత్ స్తంభం దెబ్బతిని ప్రమాదకరంగా మారడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ యాదవ్ విద్యుత్ శాఖ ఖిలావనపర్తి ఏఈ కొలిపాక మహిపాల్,ఏడిఈ వెంకటరమణయ్య దృష్టికి తీసుకెళ్లారు.సమస్యను గుర్తించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, కేవలం ఒక్క రోజులోనే దెబ్బతిన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి,దాని స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు.దీంతో గ్రామ ప్రజలకు ఏర్పడిన ప్రమాదం తప్పడంతో పాటు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ప్రజల సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన ఖిలావనపర్తి ఏఈతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి గ్రామ సర్పంచ్ సంగ రంజిత్ యాదవ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపిన విద్యుత్ శాఖ సిబ్బందికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ పట్టాల రద్దుకే పరిమితమా.. అక్రమ పట్టాదారులపై చర్యలకు ఎందుకు వెనుకడుగు?

## - అక్రమ పట్టాదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలి..

## - ప్రజాధనం రికవరీ చేయాలి..- మంథని దళిత సేన డివిజన్ అధ్యక్షుడు ఊట్ల శ్రీను..

**ముత్తారం,సెప్టెంబర్ 01: (ప్రజా జ్యోతి)**

అక్రమ పట్టాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారు బ్యాంకుల నుంచి పొందిన ప్రజాధనాన్ని రికవరీ చేస్తామని ప్రకటించిన అధికారులు.. ప్రస్తుతం అక్రమ పట్టాల రద్దుతోనే సరిపెట్టుకున్నారని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. మంగళవారం దళిత సేన నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ నాయకుల అండదండలతోనే అక్రమ పట్టాదారులను రక్షిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు.

### పోతారం ఘటన అక్రమ పట్టాదారుల విషయంలో చర్యలు ఎక్కడ?

ముత్తారం మండలం పోతారం గ్రామంలో ప్రభుత్వ భూమికి సంబంధించి 16 మంది ఫోర్జరీ సంతకాలతో అక్రమ పట్టాలు పొందారని, అనంతరం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని వినియోగించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేయించుకుని, ప్రజాధనాన్ని రుణాల రూపంలో పొందినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ ఇప్పటివరకు సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు ఎందుకు నమోదు చేయలేదని ఊట్ల శ్రీను ప్రశ్నించారు. అక్రమ పట్టాలు రద్దు చేయడంతో సమస్య పూర్తికాదని, అక్రమంగా పొందిన రుణాలను రికవరీ చేయడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే కేసుల నమోదులో జాప్యం జరుగుతోందా అనే అనుమానాలు



కలుగుతున్నాయని పేర్కొన్నారు.అక్రమ పట్టాదారులపై కేసులు నమోదు చేయకపోయినా, వారి నుంచి ప్రజాధనాన్ని రికవరీ చేయకపోయినా త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని ఊట్ల శ్రీను అన్నారు. ఈ సమావేశంలో మంథని డివిజన్‌కు చెందిన పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.



# మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలి

## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగస్టు 25వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న 15 రోజుల అవగాహన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ నేత్రదానంపై రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. “కంటి దానం మహాదానం” అని, మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. నేత్రదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యులతో చర్చించి, మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేత్రదానం ప్రాముఖ్యత, నేత్రదానానికి సంబంధించిన విధానాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను నేత్రదాన ఉద్యమంలో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. నేత్రదానం చేయాలనుకునే వారు మరణించిన ఆరు గంటలలోపు సంబంధిత నేత్రదాన కేంద్రం ఫోన్ నెంబర్ 98495 45822 శ్రీనివాస్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. దీంతో వారు కంటి రెటిన సేకరించి ఐ బ్యాంక్ కి పంపిస్తామని అధికారులు తెలిపారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపు ప్రసాదించే అవకాశం ఉన్నందున, ప్రజలు ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డీసీహెచ్ఎస్ డాక్టర్ సుభాషిణి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేందర్ బాబు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అంధత్వ నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ నయీమ్‌జహా తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎస్ .విధానాన్ని రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం. ఉద్యోగులు కార్యాలయం ముందు తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీయ ఎంప్లాయ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు. రంగురవి ఆధ్వర్యంలో. ప్రభుత్వం సి.పి.ఎస్ .విధానాన్ని రద్దుచేసి .ఓ.పి.ఎస్. విధానాన్ని పునరుద్ధరించాలని. మండల పరిషత్ కార్యాలయం ముందు. నల్ల బ్యాడ్జీలతో మంగళవారం రోజున నిరసన వ్యక్తం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాముడు ఆధ్వర్యంలో. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పెయింటింగ్ లో ఉన్న. ఆరు డి ఏ లను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ శ్రీధర్. ఆర్. ఐ.లు. వినోద్. రాజేష్. జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి. మండల సెక్రటరీలు. జి.పి .ఓ. లు. గ్రామ సెక్రెటరీ లు. తదితరులు. పాల్గొన్నారు.




## ముస్తాబాద్‌లో మండల స్థాయి కేజీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల స్థాయి కేజీఎఫ్ క్రీడా పోటీలు నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు హనుమంత్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్, బహుమతుల దాత ఎల్ల బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల విద్యాధికారి అంబటి రవీందర్, వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ బి. అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో అండర్-17 వాలీబాల్‌లో ఆవునూర్ జడ్పీహెచ్ఎస్ ప్రథమ, నామాపూర్ జడ్పీహెచ్ఎస్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-14 వాలీబాల్‌లో ఆవునూర్ ప్రథమ, నామాపూర్ ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-17 ఖోఖోలో ముస్తాబాద్ ప్రథమ, నామాపూర్ ద్వితీయ స్థానంలో నిలవగా, అండర్-14 ఖోఖోలో నామాపూర్ ప్రథమ, ముస్తాబాద్ ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-17 కబడ్డీలో ముస్తాబాద్ ప్రథమ, బంధనకల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-14 కబడ్డీలో నామాపూర్ ప్రథమ, బంధనకల్ ద్వితీయ స్థానాలు సాధించాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందించడంలో క్రీడలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు తదుపరి స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# కలెక్టర్‌కు మొబైల్ వాట్సాప్ ద్వారా రైతు ఫిర్యాదు..

## - గంటల్లోనే యూరియా బస్తాలు రైతు ఇంటికి



కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి

**ధర్మారం, సెప్టెంబరు 1 (ప్రజా జ్యోతి):**

యూరియా కోసం బుకింగ్.. బస్తాలు లేవన్న డీలర్.. కలెక్టర్ జోక్యంతో పరిష్కారం,ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఇంటికే యూరియా బస్తాలు పంపించిన అధికారులు, వివరాల్లోకి వెళితే...ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన రైతు ఈదుల గోవిందరెడ్డి యూరియా కోసం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నప్పటికీ అందుబాటులో లేదని డీలర్ చెప్పడంతో జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో డీలర్‌తో మాట్లాడించడంతో పాటు యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు.రైతు గోవిందరెడ్డి తన కుమారుడు రాజేందర్‌రెడ్డి సెల్‌ఫోన్ ద్వారా ఫర్టిలైజర్ యాప్‌లో ఆగస్టు 31న దొంగతుర్తి భాగ్యలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణంలో యూరియాను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నారు.సెప్టెంబరు 1న యూరియా కోసం డీలర్‌ను ఫోన్‌లో సంప్రదించగా.. లోడ్ తక్కువగా రావడంతో ప్రస్తుతం యూరియా బస్తాలు లేవని,ఆన్‌లైన్ బుకింగ్‌ను రద్దు చేసుకోవాలని సూచించినట్లు రైతు తెలిపారు.దీంతో ఈ విషయాన్ని రైతు గోవిందరెడ్డి పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు మొబైల్ వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారుల ద్వారా డీలర్‌తో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం డీలర్ ద్వారా యూరియా బస్తాలను నేరుగా రైతు గోవిందరెడ్డి ఇంటి వద్దకే పంపించారు. సమస్యపై వెంటనే స్పందించి యూరియా అందేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు రైతు గోవిందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



రైతు ఇంటి వద్దకే యూరియా బస్తాలు

**బ్లాక్ మార్కెట్‌పై నిఘా పెట్టాలి.రాజేందర్‌రెడ్డి**

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేస్తున్నప్పటికీ కొంతమంది ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. యూరియా బస్తాలను బ్లాక్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రైతులకు యూరియా బస్తాలు అందుబాటులో ఉండేలా ఎరువుల దుకాణాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

# ఇల్లందకుంట పి ఆర్ టి యు తెలంగాణ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండల పి ఆర్ టి యు తెలంగాణ శాఖ సర్వసభ్య సమావేశం సోమవారం జమ్మికుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలికోట జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా పల్లె రాములు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా భూపతి కృష్ణమూర్తి, మహిళా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా భూపతి వరలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా మేకల తిరుపతిరెడ్డి ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షురాలిగా జె. రాధికారాణి, కార్యదర్శులుగా ఈ. శ్రీనివాస్, సీహెచ్. రామకృష్ణ, మహిళా కార్యదర్శులుగా టి. శ్రీదేవి, ఎండీ. రేష్మ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంఘం సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్ బిల్లులు, డీఏలు వెంటనే అందేలా చర్యలు చేపట్టడంతో పాటు పీఆర్సీ అమలుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా, రాష్ట్ర నాయకులు, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ వార్డు అధ్యక్షుల నియామక ఉత్తర్వుల అందజేత

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు కి సిరిసిల్ల పట్టణంలోని 39 వార్డులకు నియమించిన వార్డు అధ్యక్షుల నియమక పత్రాన్ని వారికి అందజేశారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో వార్డు అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. నూతనంగా నియమితులైన వార్డు అధ్యక్షులందరికీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారు మరియు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు గారు అభినందనలు తెలియజేశారు.



# ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు ప్రారంభం

**ధర్మారం, సెప్టెంబరు 1 (ప్రజాజ్యోతి):**

ధర్మారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపిక పోటీలు మంగళవారం నంది మేడారం టీజీఆర్ఎస్ బాలుర పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఎంపిక పోటీలను ఎంఈఓ ప్రభాకర్, ఉపసర్పంచ్ అరిగే రవి, ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తదితరులు ప్రారంభించారు.అండర్14, అండర్17 బాలుర విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల కన్వీనర్ సౌజన్య, పీడీలు శ్రీనివాస్, గౌతమ్, కొమురయ్య, కుమార్, రాజశేఖర్, పుష్పలత, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదం తర్వాత మానసిక వేదన.. మామిడి తోటలో ఉరి

**రాయికల్, సెప్టెంబరు 01 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంతో అనారోగ్యానికి గురై మానసిక వేదనకు లోనైన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన రాయికల్ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. రాయికల్‌కు చెందిన కొందాడి శ్రీనివాసరావు (51) కొద్దిరోజుల క్రితం మేడిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అప్పటి నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. జీవితంపై విరక్తి చెంది రాయికల్ శివారులోని సిరికొండ రాజరెడ్డి మామిడి తోటలో మామిడి చెట్టుకు తాడుతో ఉరేసుకుని మృతిచెందాడు.మంగళవారం ఉదయం 10.30 గంటల సమయంలో మృతుడి భార్య కొందాడి కవిత (45) రాయికల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

# మైనర్ బాలిక సురక్షితం..

## - పోలీసులు చాకచక్యంగా అదృశ్యమైన బాలిక ఆచూకీ లభ్యం..

## - నిందితురాలు పోలీసుల అదుపులో విచారణ..

**ముత్తారం, సెప్టెంబరు ,01(ప్రజా జ్యోతి)**




మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) వసతిగృహం నుంచి అదృశ్యమైన మైనర్ బాలిక ఉదంతం ను బృందాలుగా ఏర్పడి చేదించిన ముత్తారం పోలీసులు.. మైనర్ బాలికను సురక్షితంగా గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి నిందితులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23న ఉదయం సుమారు 6 గంటలకు కవిత అనే మహిళ తాను బాలికకు పెద్దమ్మనని పరిచయం చేసుకుని, వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తానని చెప్పి బాలికను హాస్టల్ నుంచి తీసుకెళ్లింది. అనంతరం బాలిక ఇంటికి చేరుకోకపోవడంతో ఆమె తల్లి హాస్టల్‌కు వచ్చి విచారించగా, కవితతో పంపించినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో బాలిక ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.కేసు నమోదు చేసిన ముత్తారం పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బాలిక ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా బాలికను సురక్షితంగా గుర్తించి పోలీసుల సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం బాలికను సఖి కేంద్రానికి తరలించి కౌన్సెలింగ్, సంరక్షణ తదితర సహాయ చర్యలు అందిస్తున్నారు.ఘటనకు సంబంధించి నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధాజ్ఞల కొనసాగింపు

## - అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై కఠిన చర్యలు

## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంథని, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్2016లోని సెక్షన్ 7(1), సెక్షన్ 22(1)(ఏ) నుండి (ఎఫ్), సెక్షన్ 22(2)(ఏ), (బి), సెక్షన్ 22(3), సిటీ పోలీస్ యాక్ట్, 1348 నం. 9 ఫసలీ, సెక్షన్ 30, పోలీస్ యాక్ట్1861 ప్రకారం 01-09-2026 ఉదయం 6.00 గంటల నుండి 01-10-2026 ఉదయం 6.00 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కాలంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.బంద్‌ల పేరుతో సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం, ఒత్తిడి చేయడం లేదా బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు. సాధారణ పౌరులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి కొందరు వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్య పదజాలంతో ప్రవర్తించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ప్రజల భద్రత దృష్ట్యా ఈ నిషేధాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### డీజే సౌండ్స్, డ్రోన్లపై నిషేధాజ్ఞల పొడిగింపు




రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగించినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు అధిక శబ్దంతో కూడిన డీజే సౌండ్స్ వినియోగంపై నిషేధం విధించినట్లు తెలిపారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజలను సమీకరించేందుకు డీజే సౌండ్స్ వినియోగిస్తున్నట్లు గమనించామని పేర్కొన్నారు.అయితే, కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.మైక్ సెట్ వినియోగానికి సంబంధించి నిర్దిష్ట మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు కూడా 01-09-2026 నుండి 01-10-2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సి పి హెచ్చరించారు.

# పేపర్ లీకుల నుంచి నిరుద్యోగుల ఆత్మహత్యల వరకు...
# బీఆర్ఎస్ పాలనపై సమాధానం చెప్పాలి

- నిరుద్యోగ భృతి ఏమైంది..? నోటిఫికేషన్లు ఎందుకు కోర్టుల చుట్టూ తిరిగాయి..?

- ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలకు బాధ్యత ఎవరిది..?

- గురుకులాలు ఏర్పాటు చేసి అద్దె భవనాల్లో ఎందుకు నడిపారు..?గంగాడి తిరుపతి రెడ్డి

**వీణవంక, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణలో నిరుద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలకు ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ, టీజీపీఎస్సీ పరీక్షలు, నిరుద్యోగ భృతి, ఇంటర్మీడియట్ ఫలితాలు, గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు తదితర అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ పాలనపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఆయన మాట్లాడుతూ.. "టీజీపీఎస్సీ పేపర్లను బజార్లో అంగడి సరుకుగా మార్చి లీకుల వివాదాలకు దారితీసింది నాటి బీఆర్ఎస్ పాలనలో కాదా?" అని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు నోటిఫికేషన్లు విడుదల చేయడంలో జాప్యం చేయడంతో పాటు, విడుదల చేసిన నోటిఫికేషన్లు కోర్టు వివాదాల్లో చిక్కుకునే పరిస్థితి ఎందుకు వచ్చిందో నాటి పాలకులు సమాధానం చెప్పాలని అన్నారు.

**నిరుద్యోగ భృతి హామీ ఏమైంది?**

నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేసిందా? అని తిరుపతిరెడ్డి ప్రశ్నించారు."నిరుద్యోగ భృతి ప్రకటించింది మీరే కదా.. మరి నిరుద్యోగులకు భృతి ఎందుకు అందించలేదు?" అని నిలదీశారు. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసిన యువతలో తీవ్ర నిరాశ నెలకొందని అన్నారు.

**ప్రవళిక, సునీల్ నాయక్ ఘటనలను మరిచిపోయారా?**

నిరుద్యోగుల ఆత్మహత్యల ఘటనలను ప్రస్తావిస్తూ.. ప్రవళిక, సునీల్ నాయక్ వంటి యువత ప్రాణాలు కోల్పోయిన ఘటనలపై అప్పటి ప్రభుత్వం ఎందుకు సమర్థవంతంగా స్పందించలేకపోయిందని ప్రశ్నించారు.ప్రవళిక ఆత్మహత్య ఘటనపై అప్పట్లో జరిగిన రాజకీయ వివాదాన్ని గుర్తుచేస్తూ.. "ఒక నిరుద్యోగ యువతి ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో సమస్యకు పరిష్కారం చూపాల్సింది పోయి ఆమె వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయడం సమంజసమా?" అని ప్రశ్నించారు.

**ఇంటర్ విద్యార్థుల విషయంలో బాధ్యత ఎవరిది?**

ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంకనం, ఫలితాల విషయంలో అప్పట్లో తలెత్తిన వివాదాలను కూడా తిరుపతిరెడ్డి ప్రస్తావించారు."మూల్యాంకనంలో లోపాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం వాస్తవం కాదా? విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం మరింత బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం లేదా?" అని ప్రశ్నించారు.విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు అత్యంత విషాదకరమని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత ఉండాలని అన్నారు.

**జోనల్ వ్యవస్థపైనా ప్రశ్నలు**

కొత్త జోనల్ వ్యవస్థను తీసుకొచ్చిన సమయంలో స్థానికుల ఉద్యోగ హక్కుల విషయంలో స్పష్టత లేకుండా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు."తెలంగాణ యువతకు ఉద్యోగాల్లో స్థానిక అవకాశాలు కల్పించాల్సిన సమయంలో జోనల్ వ్యవస్థను ఎలా రూపొందించారు? హైదరాబాద్ విషయంలో స్థానికుల ప్రయోజనాలను కాపాడేందుకు ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదు?" అని ఆయన ప్రశ్నించారు.




**గురుకులాలు.. భవనాలు ఎక్కడ?**

గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేసినప్పటికీ అనేక చోట్ల విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కల్పించలేకపోయారని ఆరోపించారు."గురుకులాలు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. విద్యార్థులకు సరైన భవనాలు, వసతి, భోజనం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాదా?" అని ప్రశ్నించారు.అద్దె భవనాల్లో గురుకులాలు నిర్వహిస్తూ విద్యార్థులపై ఒత్తిడి పెంచడం సరికాదన్నారు.

**స్కాలర్‌షిప్‌లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటి?**

విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో జాప్యం జరిగిందని విమర్శించారు. విద్యార్థులు తమ చదువులకు సంబంధించిన ఆర్థిక సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సరైన వేతనాలు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

**ప్రజలు అన్నీ మరిచిపోలేదు**

"పేపర్ లీకులు.. నోటిఫికేషన్ల కోసం ఎదురుచూపులు.. కోర్టు కేసులు.. నిరుద్యోగ భృతి కోసం నిరీక్షణ.. నిరుద్యోగ యువతలో ఆందోళన.. ఇంటర్ ఫలితాల వివాదాలు.. గురుకులాల్లో మౌలిక వసతుల కొరత.. స్కాలర్‌షిప్‌ల జాప్యం.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు.. ఇవన్నీ తెలంగాణ ప్రజలు మరిచిపోలేదు" అని గంగాడి తిరుపతిరెడ్డి అన్నారు.గత పాలనలో జరిగిన తప్పిదాల నుంచి , మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ముందుకు సాగుతుంది అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ఇక్కడ ఉన్నా ప్రణవ్ బాబు ప్రజా సమస్యలు తెలుసు కుంటు, ప్రజా సంక్షేమమే ముఖ్యం అనుకొని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలో ప్రతి వాడలో సమస్యలు తెలుసుకుంటూ ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకొని, ముందుకు వెళ్తున్న మా ప్రణవ్ బాబు ని చూసి నేర్చుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వేములవాడ నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లకు రూ.1.56 కోట్లు



**వేములవాడ,సెప్టెంబర్,01:ప్రజాజ్యోతి.**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రయోగాత్మక అభ్యసనకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ గదుల నిర్మాణానికి రూ.1.56 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఒక్కో పాఠశాలకు రూ.26 లక్షల చొప్పున నిధులు కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేములవాడ అర్బన్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోనరావుపేట మండలం సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మేడిపల్లి మండలం కట్లకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భీమారం మండలం గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఈ నిధులు మంజూరయ్యాయి.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పన చేపట్టగా.. వేములవాడ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.సైన్స్ ల్యాబ్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

# సీపీఎస్‌ను రద్దు చేసి..పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- ఉద్యోగుల భవిష్యత్‌కు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాలి
- ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో వెంటనే చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలి
- తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ ఇన్‌చార్జి మహమూద్ డిమాండ్

**కోరుట్ల, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి**



పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, ప్రస్తుతం అమలులో ఉన్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ ఇన్‌చార్జి మహమూద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల భవిష్యత్‌కు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

**- పెన్షన్ ఉద్యోగుల హక్కు దానిని కాపాడాలి**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ఎంప్లాయిస్ జాక్ ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాక్ ఇన్‌చార్జి మహమూద్ మాట్లాడుతూ ఉద్యోగుల జీవితంలో పెన్షన్ అనేది కేవలం పదవీ విరమణ అనంతరం అందే ఆర్థిక ప్రయోజనం మాత్రమే కాదని, వారి కుటుంబాల భవిష్యత్‌కు సంబంధించిన సామాజిక భద్రత అని పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు.

**- ఉద్యోగ సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలి**

సీపీఎస్ విధానంపై ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో అనేక ఆందోళనలు ఉన్నాయని మహమూద్ తెలిపారు. ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని సూచించారు.సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణపై ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని మహమూద్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.



**- నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నిర్వహించిన నిరసనలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుతామని నాయకులు తెలిపారు.

**- ఉద్యోగుల భవిష్యత్‌పై ప్రభుత్వం దృష్టి సారించాలి**

ఉద్యోగుల పదవీ విరమణ అనంతర జీవితానికి భరోసా కల్పించే విధంగా పెన్షన్ విధానం ఉండాలని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఆర్థిక భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రణధీర్, టీజీయూఎస్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, ఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి పూర్ణచందర్, టీఎన్‌జీఓస్ నాయకులు సంపత్, ఎస్‌టీఓ గణేష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గడ్డం వేణుగోపాల్, పబ్బా శివనందం, రాజేశ్వర్ రావు, మేడి కిషన్ తో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్ పనులపై రైతులతో సమావేశం

**కొడిమ్యాల, సెప్టెంబర్ 1,(ప్రజాజ్యోతి):**

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కెనాల్ నెట్‌వర్క్ ప్యాకేజీలో భాగంగా చేపట్టనున్న పనులపై మండలంలోని గౌరాపూర్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ బండ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కెనాల్ నెట్‌వర్క్ పనులకు సంబంధించిన అంశాలపై అధికారులు, రైతులతో చర్చించారు. పనులు పూర్తయితే గ్రామ రైతులకు సాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మార్వో నరేష్ తెలిపారు. రైతుల సమస్యలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని పనులు ముందుకు సాగించాలని సర్పంచ్ కోరారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ, జీపీఓ అబ్దుల్ రజాక్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఐడీ కార్డుల పంపిణీ

**కొడిమ్యాల, సెప్టెంబర్ 1,(ప్రజాజ్యోతి):**

మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తన సొంత ఖర్చులతో ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు ఐడీ కార్డులు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తూరి మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను ఏకాగ్రతతో విని అర్థం చేసుకోవాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి. లావణ్య, ఉపాధ్యాయ బృందం, చింటూ తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- కోరుట్ల టౌన్ వన్ సెక్షన్ పరిధిలో ప్రజా బాట

**కోరుట్ల, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి**

కోరుట్ల టౌన్ వన్ సెక్షన్ పరిధిలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులతో అధికారులు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.విద్యుత్ సరఫరా, మీటర్లు, విద్యుత్ బిల్లులు, లైన్ సమస్యలు తదితర అంశాలపై వినియోగదారుల నుంచి వివరాలను సేకరించారు. ప్రజలకు విద్యుత్ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన సూచనలు చేశారు. సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ శ్యామ్, ఫోర్‌మెన్ సత్యనారాయణ, లైనింగ్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు, లైన్‌మెన్లు వేణుగోపాల్ రెడ్డి, రమేష్, ప్రశాంత్, రవి, గణేష్తో పాటు పలువురు విద్యుత్ శాఖ సిబ్బంది, వివిధ ప్రాంతాలకు చెందిన వినియోగదారులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

బుధవారం 02 సెప్టెంబర్ 2026

# విద్యార్థులకు ఉచితంగా షూల పంపిణీ

**ఎండపల్లి, సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన షూలను మంగళవారం గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు భారీగా ఖర్చవుతుందని, ఫీజులతో పాటు రవాణా, యూనిఫాం, పుస్తకాలు, షూలకు వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పలు సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులకు షూలు మంజూరు చేసినందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో మేకలు మృతి ?

## - ఏడు నెలల్లో రెండోసారి ఘటన..

## రైతు కుటుంబం కన్నీరుమున్నీరు

**ఎండపల్లి, సెప్టెంబరు 1, ప్రజా జ్యోతి,**

కుక్కల దాడిలో మేకలు మృతి చెందడంతో ఓ రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన అమరగుండ దివాకర్ ఉపాధి కోసం మేకలను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీగా మేకలను మేపిన అనంతరం వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్డులో వాటిని ఉంచారు.,షెడ్డులోకి చొరబడిన కుక్కలు మేకలపై దాడి చేయడంతో ఆరు మేకలు మృతి చెందినట్లు రైతు తెలిపారు.సుమారు ఏడు నెలల క్రితం కూడా ఇదే ప్రాంతంలో కుక్కలు దాడి చేయడంతో 14 మేకలు మృతి చెందాయని దివాకర్ వాపోయారు. తాజాగా మరోసారి దాడి జరగడంతో తమ కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరుసగా కుక్కల దాడులు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.జంతువులపై కుక్కలు దాడి చేసి బలితీసుకుంటున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధికుక్కల బెడదను నివారించాలని బాధిత కుటుంబం కోరుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో చిన్నారులు, ప్రజలు సైతం కుక్కల దాడులకు బలయ్యే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం

## - పద్మశాలి సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తాం

## - కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

## - సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరం

## - మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్





**కోరుట్ల, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణ శివారు కొనరావుపేట రోడ్డులో నూతనంగా నిర్మించిన కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. పద్మశాలి సంఘం సభ్యులు, నాయకులు, ప్రజల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం సందడిగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్‌ను సందర్శించిన వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

### - సంఘ సభ్యులకు అభినందనలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు

కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహించుకోవడం పట్ల పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులకు జువ్వాడి కృష్ణారావు అభినందనలు తెలిపారు. సంఘ సభ్యుల ఐక్యతతో చేపట్టిన కార్యక్రమాలు సమాజ అభివృద్ధికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ, కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పద్మశాలి సంఘ సభ్యులకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వివాహాలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఇది మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.పద్మశాలి సంఘం సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘ నాయకులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా సంఘం అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

### - కమ్యూనిటీ హాల్‌తో మరిన్ని కార్యక్రమాలకు అవకాశం

మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ, పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పట్టణంలోని పద్మశాలి సంఘ సభ్యులకు ఈ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సంఘ సభ్యులు ఐకమత్యంతో ముందుకు సాగుతూ సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆమె ఆకాంక్షించారు. పట్టణ అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

### - ఘనంగా సన్మానం.. వైభవంగా అన్నదానం

ఈ సందర్భంగా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం కమ్యూనిటీ హాల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ దాసరి సునీత రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రుద్ర శ్రీనివాస్, ఆడెపు మధు, దాసరి రాజశేఖర్, జిల్లా ధనుంజయ్, పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంక్షేమ సంఘం సభ్యులు, నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# జేఎన్టీయూలో రూ.5.23 లక్షల అవకతవకలు?

## - ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిపై

## కేసు నమోదు

**కొడిమ్యాల, సెప్టెంబరు 1,(ప్రజాజ్యోతి):**

మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అకౌంట్స్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సీహెచ్. సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. జీఎస్టీకి చెల్లించాల్సిన నగదు చెల్లింపులు జరగలేదన్న ఫిర్యాదుతో కళాశాల ప్రిన్సిపల్ కమిటీని ఏర్పాటు చేసి ఖాతాలను పరిశీలించారు. కమిటీ నివేదిక ప్రకారం రూ.5,23,071లను సంతోష్ తన బంధువుల ఖాతాల్లోకి జమ చేసినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఆర్అండ్‌బీ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష- పనుల నాణ్యతలో రాజీ లేకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి
- ఆర్అండ్‌బీ పనుల పురోగతిపై ఏఈలు, డీఈలతో సమీక్షించిన కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-01 ప్రజా జ్యోతి:**

జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను వచ్చే మార్చి నెలలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్అండ్‌బీ శాఖ పనులపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని



మండలాల్లో జరుగుతున్న రహదారులు, భవనాలు, ఇతర ఆర్అండ్‌బీ పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనులు ప్రారంభం కానివి, వివిధ దశల్లో ఉన్నవి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో చేపడుతున్న అన్ని ఆర్అండ్‌బీ పనులను వేగవంతం చేసి మార్చి నెలలోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.నిబంధనల ప్రకారం పనులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపులను సమర్థవంతంగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి పనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి మండలంలో చేపడుతున్న ఆర్అండ్‌బీ పనులకు సంబంధించి నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వివిధ దశల్లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా నాణ్యతతో కూడిన రహదారులు, భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈ ఈ భావ్ సింగ్,ఏఈలు, డీఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఎల్లంకి శివ రిసెప్షన్

- నూతన దంపతులకు శుభాకాంక్షల వెల్లువ

**కోరుట్ల,సెప్టెంబర్ 01 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ రేషన్ డీలర్, వ్యాపారవేత్త ఎల్లంకి రమేష్ కుమారుడు ఎల్లంకి శివ రిసెప్షన్ వేడుకలు మంగళవారం రాత్రి నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని ముక్కస్ కన్వెన్షన్ వేదికగా ఏర్పాటు చేసిన ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులను పలువురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు ఎల్లంకి రమేష్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. రిసెప్షన్ వేడుక సందర్భంగా కన్వెన్షన్ హాల్ సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి.



# మంత్రాల నెపంతో మహిళపై దాడి

- సూరంపేటలో ఘటన..నిందితులపై కేసు నమోదు

**కొడిమ్యాల, సెప్టెంబరు 1,(ప్రజాజ్యోతి):**

మంత్రాలు చేస్తున్నారన్న నెపంతో ఓ మహిళపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడికి పాల్పడిన ఘటన మండలంలోని సూరంపేటలో చోటుచేసుకుంది. ఎస్సై నరేష్‌కుమార్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిగురుల మల్లవ్వ గత కొంతకాలంగా మంత్రాలు చేస్తుందన్న నెపంతో కొందరు వ్యక్తులు ఆమెపై దాడికి పాల్పడ్డారు. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితురాలు ఆగస్టు 29న ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# వీఓఏగా తిరిగి అవకాశం కల్పించాలి

- ఎంపీకి వినతిపత్రం, అందించిన సిగిరి సునీత ఆనంద్,

**ఎండపల్లి:, సెప్టెంబర్ 1 , ప్రజా జ్యోతి,**

మండలంలోని చెర్లపల్లి గ్రామంలో వీఓఏగా తిరిగి విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని సిగిరి సునిత ఇటీవల పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. 2009 నుంచి 2025 వరకు వీఓఏగా పనిచేశానని, గ్రామంలో వీఓ భవన నిర్మాణం, ఐకేపీ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలులో కీలకంగా పనిచేశానని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజీనామా చేసి, 36 ఓట్ల తేడాతో ఓడిపోయానన్నారు. తిరిగి వీఓఏగా అవకాశం కల్పించాలని ఎంపీని కోరారు.



# కాంగ్రెస్ పాలనకు కాలం చెల్లింది.. పతనం ఖాయం: మల్యాల మారుతి

**కథలాపూర్, సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల తీరును బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మండలాధ్యక్షుడు మల్యాల మారుతి మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ పాలనకు కాలం చెల్లిందని పతనం ఖాయం అని అన్నారు. దాడికి ప్రతిదాడి తప్పదని హెచ్చరిస్తూ 'కాంగ్రెస్ డౌన్ డౌన్', 'ఖబడ్దార్ కాంగ్రెస్ నాయకుల్లారా' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, సర్పంచ్ మల్యాల రమేష్, కాసోజి ప్రతాప్, కథలాపూర్ మహేష్, జీవన్‌రెడ్డి, ప్రసాద్, ప్రమోద్, సాయిరెడ్డి, కిషోర్, రాజశేఖర్, వినోద్, అనిల్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు నరికివేతపై వార్త రాస్తే జర్నలిస్టుకే ఫోన్..

- 'నా అనుమతి లేకుండా ఎలా రాస్తావు?' అంటూ ప్రశ్నలు
- వార్త తప్పుగా ఉంటే వివరణ ఇవ్వాలి.. జర్నలిస్టును బెదిరించే ధోరణి ఎంతవరకు సమంజసం?
- ప్రజా ప్రయోజనం కోసం జరిగిన రిపోర్టింగ్‌పై ఒత్తిడి తేవడం సరికాదంటున్న జర్నలిస్టు వర్గాలు
- చెట్ల నరికివేతకు అనుమతుల అంశంపై స్పష్టత అవసరం.. వాల్టా చట్టం నిబంధనలు అమలులో ఉన్నాయా?

**కోరుట్ల, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి**

కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై చెట్టు నరికివేతకు సంబంధించిన దృశ్యాలను గమనించి, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని వార్తను ప్రచురించిన ఓ జర్నలిస్టుకు.. చెట్టు నరికిన వ్యక్తి ఫోన్ చేసి ప్రశ్నించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నా పర్మిషన్ లేకుండా నువ్వు ఎవరు వార్త రాయడానికి? అంటూ జర్నలిస్టును ప్రశ్నించడంతో పాటు, మాట్లాడిన తీరు బెదిరింపు ధోరణిలో ఉన్నట్లు సదరు జర్నలిస్టు పేర్కొంటున్నారు.

### - వార్త రాయడానికి ముందస్తు అనుమతి అవసరమా?

ప్రజా సమస్యలు, పర్యావరణానికి సంబంధించిన అంశాలు, రోడ్డు భద్రత, చెట్ల నరికివేత వంటి విషయాలపై వాస్తవాలను సేకరించి వార్తలు అందించడం జర్నలిస్టుల వృత్తిపరమైన బాధ్యతలో భాగమేనని జర్నలిస్టు వర్గాలు పేర్కొంటున్నాయి. ఒక చెట్టు నరికివేత బహిరంగంగా కనిపిస్తే, దానిపై ప్రజలకు సమాచారం అందించేందుకు వార్త రాయడానికి సంబంధిత వ్యక్తి నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే వార్తలో ప్రచురించిన అంశాలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఎవరైనా భావిస్తే, సంబంధిత వ్యక్తికి తన వివరణను వెల్లడించే పూర్తి అవకాశం ఉంటుంది. వాస్తవాలను స్పష్టం చేయడం, ఆధారాలను చూపించడం, అవసరమైతే ఖండన ఇవ్వడం ప్రజాస్వామ్య పద్ధతిలో సరైన మార్గమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### - వార్త తప్పైతే వివరణ ఇవ్వండి.. జర్నలిస్టును ఎందుకు ప్రశ్నించాలి?'

వార్తలో తప్పులు ఉంటే వాటిని జర్నలిస్టు దృష్టికి తీసుకురావచ్చు. ఏ అంశం తప్పుగా ప్రచురితమైందో స్పష్టంగా తెలియజేసి, సరైన సమాచారాన్ని అందించవచ్చు. కానీ నా అనుమతి లేకుండా వార్త ఎలా రాస్తావు? అనే విధంగా జర్నలిస్టును ప్రశ్నించడం, ఒత్తిడికి గురిచేసేలా మాట్లాడటం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అంశంపై వార్త ప్రచురించినందుకు జర్నలిస్టుపై వ్యక్తిగతంగా ఒత్తిడి తీసుకురావడం లేదా బెదిరింపు ధోరణిలో మాట్లాడటం జర్నలిజం స్వేచ్ఛపై ప్రభావం చూపే పరిణామంగా భావించాల్సి ఉంటుందని జర్నలిస్టు వర్గాలు అంటున్నాయి.

### - చెట్టు నరికివేతపై నిబంధనలు ఉన్నాయా?

తెలంగాణలో చెట్ల నరికివేతకు సంబంధించి వాల్టా చట్టం మరియు దానికి సంబంధించిన నిబంధనలు అమల్లో ఉన్నాయి. చెట్ల సంరక్షణ, నరికివేతకు అనుమతులు వంటి అంశాలకు చట్టపరమైన విధానాలు ఉన్నాయి. చెట్టును నరికివేయడానికి ముందు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాల్సిన సందర్భాలు చట్టంలో పేర్కొనబడ్డాయి.ముఖ్యంగా రహదారుల వెంట, ప్రభుత్వ పరిధిలో లేదా ప్రజలకు సంబంధించిన ప్రదేశాల్లో ఉన్న చెట్ల విషయంలో అనుమతులు, సంబంధిత శాఖల పాత్ర వంటి అంశాలు కీలకంగా ఉంటాయి. అందువల్ల కోరుట్ల వేములవాడ రోడ్డుపై జరిగిన చెట్టు నరికివేతకు సంబంధించి అనుమతి తీసుకున్నారా? ఏ శాఖ నుంచి అనుమతి పొందారు? ఏ కారణంతో చెట్టును తొలగించారు? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### - అనుమతి ఉంటే బయటపెట్టాలి.. లేకుంటే అధికారులు స్పందించాలి

చెట్టు నరికివేతకు అధికారిక అనుమతి ఉన్నట్లయితే, ఆ అనుమతికి సంబంధించిన వివరాలను సంబంధిత వ్యక్తి లేదా అధికారులు వెల్లడించవచ్చు. చెట్టును నరికేందుకు అనుమతి ఎందుకు ఇచ్చారు? చెట్టు ఏ ప్రాంతంలో ఉంది? రహదారి విస్తరణ, నిర్మాణ పనులు లేదా ఇతర ప్రజా అవసరాల కారణంగా తొలగించారా? అనే విషయాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.అదేవిధంగా ఎలాంటి అనుమతి లేకుండా చెట్టు నరికివేత జరిగి ఉంటే, సంబంధిత అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ అంశాన్ని ప్రశ్నించడం, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం మీడియా బాధ్యతలో భాగమేనని పలువురు పేర్కొంటున్నారు.

### - రోడ్డు పక్కన చెట్లకూ 'ఫెల్లింగ్ పర్మిషన్' విధానం

తెలంగాణ అటవీ శాఖ అధికారిక సమాచారంలో చెట్ల నరికివేతకు సంబంధించి ఫెల్లింగ్ పర్మిషన్ విధానం ఉన్నట్లు పేర్కొనబడుతోంది. రహదారి పక్కన ఉన్న చెట్ల విషయంలో కూడా అనుమతుల ప్రక్రియకు ప్రాధాన్యత ఉంటుంది.అందువల్ల కోరుట్ల,వేములవాడ రహదారిపై చెట్టు నరికివేత ఘటనకు సంబంధించి చెట్టు ఎవరి ఆధీనంలో ఉంది? నరికివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు? అనుమతి ఏ నిబంధనల ప్రకారం వచ్చింది? అనే ప్రశ్నలకు సంబంధిత శాఖ అధికారులు సమాధానం ఇవ్వాల్సి ఉంది.

### - జర్నలిస్టుకు ఫోన్ చేసి ప్రశ్నించడం ఎందుకు?

చెట్టు నరికివేతపై వార్త ప్రచురితమైన తర్వాత జర్నలిస్టుకు ఫోన్ చేసి "నా పర్మిషన్ లేకుండా ఎలా వార్త రాస్తావు?" అని ప్రశ్నించడం ఇప్పుడు స్థానికంగా చర్చకు దారితీసింది. వార్త ప్రచురించే ముందు ప్రతి వార్తకు సంబంధించి వ్యక్తిగత అనుమతి తీసుకోవాలనే పరిస్థితి ఏర్పడితే, ప్రజా సమస్యలు, అక్రమాలు, అవకతవకలు, పర్యావరణ అంశాలు వెలుగులోకి రావడం కష్టమవుతుందని జర్నలిస్టులు అంటున్నారు.

వార్తపై అభ్యంతరం ఉంటే ఖండన ఇవ్వడం, వివరణ



పంపడం, వాస్తవాలను ఆధారాలతో వెల్లడించడం వంటి ప్రజాస్వామ్య మార్గాలు అందుబాటులో ఉన్నాయని వారు గుర్తుచేస్తున్నారు.

### - వార్తను ప్రశ్నించండి.. జర్నలిస్టును కాదు

ఒక వార్తపై అభ్యంతరం ఉన్నప్పుడు ప్రశ్నించాల్సింది వార్తలోని అంశాలను మాత్రమేనని, వార్త రాసిన వ్యక్తిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం సరికాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వార్త నిజమా? కాదా? అనేది ఆధారాలతో తేల్చుకోవాలి. ఒకవేళ వార్తలో పొరపాటు ఉంటే సంబంధిత జర్నలిస్టుకు తెలియజేసి సరిదిద్దే అవకాశం కల్పించాలి. కానీ ఫోన్ చేసి ఒత్తిడికి గురిచేసేలా మాట్లాడటం మాత్రం సరైన పద్ధతి కాదని పలువురు అంటున్నారు.

### - ప్రజా ప్రయోజనమే జర్నలిజం ప్రధాన లక్ష్యం

ప్రజలకు సంబంధించిన అంశాలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయడం జర్నలిజం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కోరుట్లవేములవాడ రహదారిపై చెట్టు నరికివేత చిన్న విషయంగా కనిపించినప్పటికీ, దాని వెనుక చెట్టు నరికివేతకు అనుమతి ఉందా? పర్యావరణ నిబంధనలు పాటించారా? ప్రజా ఆస్తికి సంబంధించిన చెట్టా? ప్రైవేట్ స్థలంలోని చెట్టా? వంటి అనేక ప్రశ్నలు ఉన్నాయి.ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది జర్నలిస్టు కాదు.. సంబంధిత వ్యక్తి మరియు అధికార యంత్రాంగమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### - అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అంశాలు

ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.చెట్టు నరికివేతకు అనుమతి తీసుకున్నారా?అనుమతి తీసుకుని ఉంటే ఏ శాఖ నుంచి తీసుకున్నారు?

### అనుమతి పత్రం ఎప్పుడు జారీ అయింది?

చెట్టు నరికివేతకు కారణం ఏమిటి?రహదారి పక్కన ఉన్న చెట్టును తొలగించేందుకు ఏ నిబంధనలు వర్తిస్తాయి?

### అనుమతి లేకుండా చెట్టు నరికితే చర్యలు ఏమిటి?

ఘటనపై అధికారులు పరిశీలన చేపట్టారా?ఈ ప్రశ్నలకు సమాధానాలు వెలువడితే అసలు వాస్తవాలు ప్రజలకు స్పష్టమయ్యే అవకాశం ఉంది.